# పేకమేడ

శ్రీ భరణి

—o—

'బాబు'కు తలంటి పోసి చంకనెత్తుకొని రాజ్యం గబగబా మేడమీదికి వచ్చింది. "ఏమండోయి బాబు భలే అసాధ్యుడిలా ఉన్నాడు ... అన్నీ మీ పోలికలే వాడి మాటలు వింటుంటే ... అబ్బా .. అబ్బా యెంత కొంటె వెధవ" అంది గుక్క తిప్పుకోకుండా. పేపర్ కిందపారేసి బాబు చిరునవ్వు ఆనందిస్తూ ... "ఏమంటున్నాడు బాబు" అన్నాను

"ఏముంది_కాబోయే వకీలు గారి సుపుత్రుడుగా" అంది రాజ్యం గుబురుగా పెరిగిన బాబు గిరిజాలను తుడుస్తూ.

"అసలు విషయం చెప్పు రాజ్యం"

"ఏముంది మీ మాదిరే క్రాస్ పరీక్షలు చేస్తూంటాడు"

"ప్రస్తుతం యే విషయంలో?"

బాబుకుబొట్టూ, కాటుకా పెడ్తూయిలా అన్నాడు. "బిస్కత్తు పెట్టమ్మా" అన్నాడు. "లేదు నాయినా బిస్కత్తులు ఎలుక యెత్తుకుపోయింది; రేపు కొంటాములే" అన్నా "మూత పెట్టావుగా" అన్నాడు "అవును గట్టిగానే మూతపెట్టాను" అని అన్నాను. 'మరెలా తీసింటుందమ్మా ఎలుక?' 'అది తెలియటంలేదు బాబు' అని అంటే అంటాడు కదా "ఎలుకకి చేతులు లేవు... గట్టిగా ఉన్న మూత ముక్కుతో తీయటానికి వీలుకాదు .. ఆ ... తెలిసింది

తెలిసింది ... తోకతో తీసింటుంది కదూ". అని అంటున్నాడు అంది రాజ్యం ఉబికి వస్తూన్న సంతోషం కప్పి పుచ్చుకొంటూ.

"సమాధానం యెలా ఉంది"

'భలేగా వుంది'

"అవును మరి లాయర్ గారి కొడుకుగా"

◆ ◆ ◆

"పరీక్షలు యెలా వ్రాశారు?"

'దంచేశాను డియర్!'

'అయితే జూన్ నుంచి ప్రాక్టీసు పెడ్తారా'?

"ప్రాక్టీసు సంగతి తరువాత ముందు రిజల్టు రావాలిగా"?

"మీరు ప్యాసు కాకపోతే మరెవరు ప్యాసవుతారండి?"

"నువ్వు పిచ్చిదానివి"

"అవును అందుకనేగా మీకంత యెగతాళి" అని చీర సర్దుకుంటూ అద్దం ముందు, నిలబడి "నా మనసులో చిన్న కోరిక ఒకటి ఉన్నదండి" అన్నది.

"కోరికా యెలాంటిది ... కోరికను

సంబంధించింది ఈ భువిలో దొరుకుతుందా?"

"అబ్బా మీదంతా చోద్యంగా ఉంది. నేనేం .. అసంభవాన్ని కోరటానికి...!"

"అలా ఆగిపోయినావేం పూర్తిచెయ్యి"

కోరగా, కొంటెగా నా కళ్ళలోకి చూస్తూ "మీరు ప్రాక్టీసు పెట్టగానే, నేనూ, మీరు మీనల్లకోటుతో, బాబు ఫోటో తీయించుకోవాలి సుమా"!

"బస్ అంతేనా .... పారిజాతాన్ని కోరుతున్నావనుకున్నాను"

"మీరు వకీలవుతే మన బాబు ఏమవుతాడండీ?"

"మాతృత్వం వహించిన దానివి అదీ నువ్వే చెప్పు"

"హైకోర్టు జడ్జి"

"ముమ్మాటికీ కాదు రాజ్యం. వాడు సుప్రీంకోర్టు జడ్జి అవాల్సిందే"

"అబ్బా మాబాబు సుప్రీంకోర్టు జడ్జి" అని అంటూ గట్టిగా ముద్దు పెట్టుకొంది; బాబును'

♦ ♦ ♦

"పరీక్షఫలితాలు రేపు తెలుస్తాయి" తెల్సినప్పటినుండే అర్థంలేని ఆదుర్దా, భయం, ఆందోళన ఒక్కుమ్మడిగా హృదయంలో చెలరేగినాయి. ఆ రాత్రి కలల్లో ప్రముఖ వకీళ్లు, కోర్టులు, నల్లకోట్లు, పుస్తకాలు గిర్రున స్మృతిపథంలో తిరగటం అదే నా తొలిసారి "పరీక్షరిజల్ట్సు" హిస్టీరియానుభవం అంటే నమ్మండి! రేపు అరుణోదయం కాగానే యెలాంటివార్త వింటాను! యెలాంటి వాతావరణంలో ఉంటాను, యెలాంటి అనుభూతులను! చవి చూస్తాను ... ఈ ఆలోచనలతో మెదడు వేడెక్కింది. నిశిరాత్రి ఘడియలు దొర్లిపోయినయ్.

♦ ♦ ♦

నే కప్పుకొన్న దుప్పటి లాగేస్తూ "సుప్రభాతం ... సుస్వాగతం ... లేవండి వకీలుగారు" అంది శ్రీమతి. నేను గుడ్లప్ప చెప్పి నిశ్చేష్టుడయి చూస్తూంటే "మీరు ప్యాసయినారు ... లేవండి వకీలుగారు" అంది మళ్ళీ.

పక, పక నవ్వులు, సిరి, సిరి నవ్వులతో గది పలుసార్లు ప్రతిధ్వనించింది. ఆ రోజు సాయంత్రం నేను, శ్రీమతి, బాబు సరధుల్లేని ఆనందాన్ని అనుభవించాం. జీవితంలో నూతన ఘట్టం ప్రారంభమైంది. ఇప్పుడే నేను వకీలును-బాబు జడ్జి, శ్రీమతి వకీలుభార్య.

♦ ♦ ♦

వారం రోజులు దొర్లిపోయినయ్.

ప్రాక్టీసు విషయం ఆలోచిస్తున్నాను. రాజ్యం తన సలహాలను వొలకపోస్తోంది.

"పోస్టు ... పోస్టు ..."

'మనియార్డర్ వచ్చినట్టుంది.. తీసుకో' అన్నాను. గుమ్మంలోకి వెళ్ళివచ్చి "మనియార్డరు కాదు ... నా తలకాయ కాదు... ఏదో కవరు" అని విసిరి కవరు చేతికిచ్చింది.

కవరుచించి సన్నటి కాగితాన్ని లాగాను.

"రాజ్యం ... రాజ్యం ..."

"ఏమిటండి ?"

"పరీక్షపోయింది"

'ఆ... ఆ... యేమిటండి పారసేది ?'

"అపును పరీక్షపోయింది. పొరపాటున నంబరు పత్రికలో ప్రకటితమైందని విశ్వవిద్యాలయంవారు వ్రాశారు" అన్నాను.

"ఏడవలేకపోయారు" ... జలజల కన్నీటిబొట్లు కాటుక కళ్ళనుండి రాలినయ్. మా యిద్దరి పాలిపోయిన మొహాలను మా జడ్జి ... కాదు, మా బాబు చూస్తూ నిలబడ్డాడు.

పాత్రుడుగారి

బాలసంజీవిని (Regd)

పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును

డాక్టరు పిల్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్స్,

19, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు-4. Phone 71354

కుంభకోణము బ్రాంచి : 7. సారంగపాణి కోవిల తూర్పువీధి.

అన్ని మందుల షాపులలోను దొరకును.